Follow :netifocusnewsdaily

www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

హైదరాబాద్
గురువారం
02-10-2025

వెల: రూ.4/-
సంపుటి: 01 సంచిక: 40
పేజీలు: 04

Published From: Hyderabad

Editor: Mankali Tharun

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

- 69మంది మృతి
- అనేక మందికి గాయాలు
- రిక్టర్ స్కేల్‌పై 6.9 భూకంప తీవ్రతగా నమోదు

సెబు, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 1:
సెంట్రల్ ఫిలిప్పీన్స్‌లో మంగళవారం రాత్రి భారీ భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 69మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. మిగతా 2లో..



## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

- 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం
- ఎపిలో నాలుగు, తెలంగాణకు నాలుగు మంజూరు

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 1:
ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు మిగతా 2లో..



జూబ్లీహిల్స్ నియోజకవర్గం

## జూబ్లీహిల్స్ బైపోల్‌పై సీఎం కసరత్తు



### సిఎంతో మంత్రులు పిసిసి చీఫ్ భేటీ

గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 1:
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ మిగతా 2లో..

### చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి

- ప్రజలకు సీఎం, గవర్నర్ దసరా శుభాకాంక్షలు
- సొంతూరులో దసరా వేడుకల్లో పాల్గొననున్న సీఎం
- సీఎం కొడంగల్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

2



## రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కన్నుమూత

- తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం
- ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు మంత్రిగా బాధ్యతలు
- 4న తుంగతుర్తిలో అంత్యక్రియలు

హైదరాబాద్/సూర్యాపేట, అక్టోబరు 1:
కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి(73) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దామో దర్‌రెడ్డి కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆరోగ్యం మరింత ఇబ్బందికరంగా మారడంతో కుటుంబసభ్యులు ఆయనను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 10 గంటలకు దామోదర్‌రెడ్డి తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతిక కాయాన్ని గురువారం కిమ్స్ ఆస్పత్రికి తరలించనున్నారు. అనంతరం శుక్రవారం (ఈ నెల 3న) హైదరాబాద్ మిగతా 2లో..



### నేడు సెలవు

పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులు, ఏజెంట్లకు 'నేటి ఫోకస్‌న్యూస్' దసరా శుభాకాంక్షలు
దసరా సందర్భంగా గురువారం సెలవు. కావున 'ప్రభాత జాగృతి' సంచిక శుక్రవారం (03.10.2025) వెలువడదు. తిరిగి పునర్దర్శనం శనివారం 04.10.205.
- చైర్మన్ అండ్ డైరెక్టర్



## బీఆర్ఎస్‌తో నాకు సంబంధం లేదు

- బీసీ జీవో ఇచ్చి.. కోర్టులో కేసులు వేయించిన రేవంత్‌రెడ్డి
- ఈటల రాజేందర్ బీసీలని తప్పుదోవ పట్టించడం తగదు
- గ్రామాల్లో తప్పుడు రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయం: కవిత

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 1:
బీఆర్‌ఎసతో తనకు ఎటువంటి సంబంధం లేదని.. ఇచ్చి పుచ్చుకోవడాల్లాంటివి కూడా లేవని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బంజారాహిల్స్ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో బుధవారం మాట్లాడుతూ.. బాకీకార్డు అనేది ఆ పార్టీ తీసుకున్న రాజకీయ అంశమని.. మిగతా 2లో..



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- 2028లో అధికారంలోకి వస్తాం
- బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

2

## పండుగకి ఊరెళ్లిపోదాం!



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 1:
దసరా పండుగను జరుపుకునేందుకు హైదరాబాద్ వాసులు చాలామంది సొంతూరి బాటపట్టారు. గురువారం నుంచి ఆదివారం వరకు వరుసగా సెలవులు ఉండడంతో హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సొంతూళ్లు బయలుదేరారు. దీంతో హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు వెళ్లే రహదారులు, ఏపీకి వెళ్లే రహదారులు బుధవారం ఉదయం నుంచే



